# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 04.07.2018 ( బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXIX /52/2018 తేది: 29.06.2018

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 31-36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18-29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే సూచానలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-37 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- 50 నుండి 60 మి.మీ. కంటే తక్కువ వర్షపాతం నమోదైన ప్రాంతాలలో వర్షాధార పంటలైన జొన్న, సజ్జ, మొక్కజొన్న, సోయాచిక్కుడు, పెసర, ప్రత్తి, కంది మొదలగు పంటలను విత్తుకోకూడదు.
- బరువు నేలల్లో సోయా చిక్కుడును కందిలో అంతర పంటగా విత్తుకోవాలి.
- కంది పంటను ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలలో అంతర పంటగా విత్తుకోవాలి.
- మొక్కజొన్న, జొన్న, సజ్జ, సోయాచిక్కుడు మొదలగు పంటలను బోదెలు మరియు సాళ్ళ పద్ధతిలో విత్తుకోవాలి.
- వరి సాగు చేసే పొలాల్లో, తొలకరి వర్షాలను ఉపయోగించుకొని జనుము మరియు జీలుగను పచ్చి రొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేనిచో పచ్చి రొట్టగా విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.
- తేలిక పాటి నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మొక్కజొన్న పంటను తేలిక పాటి నేలల్లో వర్షాధార పంటగా సాగు చేయరాదు.
- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో తేలిక పాటి నేలల్లో జొన్న మరియు కందిని అంతర పంటగా జూన్ 30 వరకు విత్తుకోవాలి.
- మధ్యకాలిక వరి రకాలను కిలో విత్తనానికి 1 గ్రా. కార్బండజిం లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి విత్తన శుద్ధి చేసుకొని నారుమళ్ళు పోసుకోవలెను.
- పెసర, సోయాచిక్కుడు పంటలలో కిలో విత్తనానికి 2.5 గ్రా. కార్బండజిమ్ మరియు 30గ్రా. కార్బోసల్ఫాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట, వంగ మరియు మిరప నారుమళ్ళు పోసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre(ACRC),**

**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 01.07.2018 (Till Sunday morning)**

**BulletinNo.XXIX/51/2018** **Dt:26.06.2018**

During last three days light to moderate rains occurred at many places and light rains over different parts of the State. The maximum and minimum temperatures ranged between 31-36$^0$C and 18-29$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light rains may occur over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 29-37$^0$C and 20-27$^0$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- Don't take up sowing of rainfed crops like Jowar, Bajra, Maize, Soybean, Greengram, Cotton, Redgram etc., where ever cumulative rainfall is less than 50-60 mm.
- Take up soybean as intercrop in redgram in medium to heavy soils.
- Sow the Redgram as inter crop in Cotton or Maize.
- Sow the crops like Maize, Jowar, Bajra, Soybean etc., in ridge and furrow method.
- By taking advantage of recent rains, take-up sowing of Sunhemp and Dhaincha as in-situ green manure crop preceding rice. Sow Greengram as catch crop preceding rice depending on the availability of irrigation.
- Don't sow the paddy nurseries of Telangana Sona (RNR 15048) rice in the month of June.
- Do not sow Cotton and Soybean in light soils under rainfed conditions.
- Don't sow the Maize crop in light soils under rainfed conditions in South Telangana Districts.
- Complete the sowing of Jowar +Redgram intercropping by the end of June in light soils of south Telangana districts.
- Take up rice nurseries of medium duration varieties duly treating with Carbendazim @ 1 g or Mancozeb @ 2.5 g per kg of seed.
- Sow the Greengram, Soybean after seed treatment with Carbendazim @ 2.5 g and Carbosulfan @ 30 g per kg of seed.

**Vegetables**

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Take-up nursery sowing of Tomato, Brinjal and Chillies
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC)**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**